న్యూఢిల్లీ సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, ెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోం ది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్లు సమాచారం.

# కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..!

న్యూఢిల్లీ: వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్‌లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్ లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్ లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్ట ర్స్‌కుసమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచార ణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# How Great Nicobar Can Turn Into India's Hormuz-Like Strategic Bet Against China




**New Delhi:** Great Nicobar Island, the southernmost point of India, which is closer to the coasts of Thailand, Malaysia and Indonesia than to mainland India, is set to witness one of New Delhi's biggest and most strategic developments in decades. The Prime Minister Narendra Modi government has given the green light to the US $9 billion Great Nicobar project, which will transform the Andaman and Nicobar archipelago into a strategic maritime and economic hub. Spread across 166 square kilometres, the project includes construction of a transhipment port, a civilian-military airport, a power plant, tourism infrastructure and a township for 350,000 people on the island. It is slated for completion over three decades, with its first phase due by 2028. Currently, India's ports lack deep-water berths for large ships. Because of this, cargoes are routed through Colombo and Singapore, resulting in substantial revenue losses for India. When completed, the hub's 14.2 million TEU (Twenty-Foot Equivalent Unit) International Container Transhipment Terminal will not only reduce India's reliance on other transhipment hubs but also strengthen the country's ability to monitor a critical maritime corridor in the Indian Ocean, giving New Delhi a stronger strategic foothold near the Strait of Malacca.

**China's 'Malacca' Problem**

The Strait of Malacca is the main maritime chokepoint connecting the Indian Ocean to the Pacific through the South China Sea. It is one of the world's most vital shipping lanes, accommodating around 25 per cent of global maritime trade and nearly 30 per cent of all global petroleum flows. Because it is the shortest and most cost-effective sea route for energy and manufactured goods, roughly two-thirds of its maritime commerce and close to 70-80 per cent of its oil imports transit through the strait, according to recent data. Beijing has long tried to shed this heavy reliance on a single, vulnerable artery by developing routes through more southern Lombok and the Sunda Straits to bypass the Malacca Strait, but these deviations add 1,800 km and 3,000 km, respectively, to the journey, adding to both the cost and time of critical imports like crude and gas into China. Over the past two decades, China has also tried to develop alternative trade and pipeline corridors, such as the China-Pakistan Economic Corridor and routes in Myanmar, to bypass the Malacca Strait, which still remains its main energy route. But the US-Iran war and the subsequent economic weaponisation of the shipping traffic and energy exports across the Strait of Hormuz have increased the importance of Malacca as a potential chokepoint in the case of any future conflict in South Asia. China's anxieties stem from the geography of Great Nicobar, which makes it potentially a valuable sentry for India, watching over the Strait of Malacca.

**India's Strategic Bet**

The Indian government, in recent months, has increasingly acknowledged the strategic value of the Great Nicobar Island. In a May release, the government said the Great Nicobar project "is a strategic project which aims to strengthen India's presence in the Andaman Sea and Southeast Asia." The government described the project as a maritime and economic hub close to the East-West shipping route and a key to the country's defence and national security objectives. "The project is designed to enhance India's national security, strategic and defence presence, strengthen the islands' economic position, and accelerate holistic development in the region," it added. Defence and diplomacy analysts also believe the maritime development on the island has a strategic value because it is situated right at the mouth of the Malacca. "It is a great place to monitor all the traffic coming in and out of the strait," Shekhar Sinha, a former vice chief of the Indian Navy, told Al Jazeera. "It would give India an edge in maritime domain awareness," he added, referring to New Delhi's ability to track and monitor activity at sea. Sanjay Iyer, a former brigadier in the Indian army and a military diplomat, also said the Great Nicobar project is probably one of the more consequential strategic bets India has made in recent decades. "It gives India a persistent presence in the eastern Indian Ocean rather than the occasional visit, better awareness of what's moving through the region, and a degree of leverage that didn't exist before," he said while talking to South China Morning Post. Iyer noted that New Delhi isn't going to blockade the Malacca Strait in peacetime. "Nobody seriously expects that. But the infrastructure on Great Nicobar improves India's ability to monitor [China's] PLA Navy movements between the western Pacific and the Indian Ocean," he added. To avoid the scrutiny, if Chinese vessels sail via alternative routes along the Sunda Strait or Lombok Strait in Indonesia, it would add significant distance and cost for Beijing. Iyer noted that the Great Nicobar presented a maritime barrier that India could impose on China. "That shifts the calculus in any future standoff, even if neither side ever fires a shot."

**India's Maritime Benefits**

AFP Apart from giving a strategic edge over China, the Great Nicobar project will also reduce India's reliance on the deep-sea ports of neighbouring nations. At the project's core is the construction of the International Container Transhipment Port at Galathea Bay. For India, which has long trans-shipped a sizeable share of its containers through foreign ports, a deep-water port able to receive the largest container vessels changes the unit economics of trade. Therefore, a single mainline call can replace several feeder movements through Colombo or Singapore, keeping handling fees, insurance margins and ancillary services within the domestic economy rather than exporting them. Around 95 per cent of India's international trade by volume is transited via sea. It is supported by a vast network of 12 major ports and 200 minor and intermediate ports across the country's 7,516km (4,670 miles) coastline. According to analysts, India has been underutilising its potential in the Indian Ocean, which is a vital artery for commerce and energy supplies connecting Europe, Asia and Africa. In contrast, experts pointed out that China has been building a network of overseas commercial and military infrastructure, energy pipelines, and naval facilities in Sri Lanka and Pakistan to gain greater access to the Indian Ocean. But now, "India wants to reduce its logistical dependence on foreign transhipment hubs such as Colombo, Singapore, and Port Klang," Uday Chandra, a professor at Ashoka University, told the South China Morning Post. "It is India's attempt to convert its inherited colonial geography into maritime leverage in the 21st century. A significant proportion of cargo business on the east-west corridor can be captured by India directly without depending wholly on foreign maritime hubs," he added. Chandra noted that the Great Nicobar pushes India to think like a maritime or an island power. "The Andaman and Nicobar chain is where contemporary India blends into Southeast Asia," Chandra said, adding that the project could mark "the rise of archipelagic India", enabling it to form "strategic hinges" between the Indian Ocean and the Pacific Ocean for surveillance, logistics, and deterrence.

**The Ecological Dilemma**

Despite the strategic advantages, critics, including natives, have warned that its development on the island could come at a steep ecological cost. Situated at the far south of the Nicobar Islands, the Great Nicobar is home to a few hundred Shompens -- a seminomadic hunter-gatherer tribe living in dense forest interiors -- and a few thousand fishing-dependent communities who survive on the island's ecosystem. However, a government-appointed environmental panel has approved the project and rejected petitions citing ecological concerns.

## Indian Man, 33, Charged In US Crash That Killed His Pregnant Teen Partner





**Washington:** The mother of a pregnant teenager, who, along with her unborn child, was killed in a Range Rover Velar crash in Ohio, United States, has said she wants the Immigration and Customs Enforcement (ICE) to deport the Indian man charged over the incident. Annette Holmes said she does not want 33-year-old Tarsem Singh to remain in the country. According to the victims' family, Singh, an Indian national living in the US illegally, was the father of 17-year-old Ashlee Holmes' unborn child. Relatives told Newsweek that Ashlee tried to leave the relationship several times but was not successful. "Nobody should ever deserve to die while pregnant with their first kid," Annette Holmes, 40, told Newsweek. "I'm OK with him being kicked out of the country permanently. We came to find out he came here illegally at first. They can send him wherever he is best off because I don't want him in the States no more," she added.

**How Ashlee Holmes Was Killed**

According to the police, Ashlee was a passenger in a Range Rover Velar when the vehicle crashed on February 16. Authorities said the accident occurred after Singh failed to stop for law enforcement and led deputies on a high-speed chase that reached speeds of about 100 miles per hour before ending in a collision. Citing the Ohio State Highway Patrol's crash report, Newsweek reported that the Range Rover was initially clocked at 79 mph in a 55 mph zone before accelerating to more than 120 mph during a pursuit. The vehicle failed to negotiate a curve, crossed left of centre, and struck a Jeep before overturning several times. Ashlee was ejected from the car after it crashed. She suffered fatal injuries, and her unborn child also did not survive, according to the Ohio State Highway Patrol's crash report. ICE has, meanwhile, lodged a detainer against Singh, 33. He has been indicted on multiple felony charges, including involuntary manslaughter, reckless homicide and aggravated vehicular homicide. Under federal law, Singh -- who has a $1 million bond -- is presumed innocent unless proven guilty in court. According to the Department of Homeland Security, Singh entered the country illegally in February 2017 through the southern border in California and was arrested before a judge ordered his release on bond. Under the ICE detainer, Singh is set to remain in custody and could face deportation proceedings following the outcome of the criminal case. A jury trial is set for August 17-21.

## Ball Of Fire, Roof Collapse: Video Shows Moment Drone Hit Kuwait Airport




**Al Asimah Governorate:** Kuwait has released surveillance footage showing the moment when an Iranian drone struck Terminal 1 at Kuwait International Airport. One person, an Indian national, was killed in the attack that also injured dozens of others and caused significant damage to Kuwait's aviation infrastructure. Iran's Islamic Revolutionary Guard Corps (IRGC) has denied targeting the Kuwait airport, claiming that damage was caused by a malfunctioning US-made Patriot missile that fell after failing to intercept Iranian missiles. The footage of the strike has been published by Kuwait's General Directorate of Civil Aviation (DGCA) on X, showing the first moments of a deadly attack and the aftermath of what authorities called a "brutal Iranian aggression". The clip shows part of the terminal's roof collapsing after the projectile hits the building. "The first moments of the brutal Iranian aggression via drones, which Terminal 1 (T1) of Kuwait International Airport was subjected to on 3 June 2026, causing loss of life, severe human injuries, and extensive material damage," the post accompanying the video read. "The first moments following the brutal Iranian drone attack on Terminal 1 (T1) at Kuwait International Airport on 3 June 2026, which resulted in loss of life, serious injuries, and extensive material damage."

**The Attack**

Iranian drones heavily damaged a passenger terminal at Kuwait's main airport on Wednesday, killing one person, wounding at least 63 other people, and briefly closing the airfield. It was the latest in back-and-forth attacks by Iran and the US that tested a fragile ceasefire. India's foreign ministry confirmed that one of its nationals was killed and several others were wounded in the airport strike. The Indian Embassy in Kuwait has said that the mission was "closely coordinating" with Kuwaiti authorities to render all possible support and assistance to the bereaved family in India and those who were injured in the attack. The strike reinforced the risks to residents and travellers in Gulf countries that had considered themselves relative havens before the US-Israeli war with Iran. Kuwait's military condemned the strike as an act of "criminal Iranian aggression". At the same time, Iran's Revolutionary Guards accused US forces of provoking a response by targeting a tanker and a communications tower on the country's Qeshm Island. The attacks constitute one of the more severe tests yet of a fragile April 8 ceasefire that paused more than a month of war sparked by the US-Israeli bombing of Iran and has largely held despite sporadic exchanges of fire.

## Loud Message To Trump": US House Passes Resolution To End Iran War



"The US House of Representatives passed a resolution Wednesday ordering the withdrawal of American troops from the Iran war -- a largely symbolic move that nonetheless delivers a political blow to President Donald Trump. Four members of Trump's majority Republicans joined Democrats in backing the measure, which passed 215-208 and heads to the Senate, but would ultimately face a presidential veto. "This is a loud and unambiguous message to Donald Trump on behalf of the American people: it's time to end his deeply unpopular and illegal war of choice in Iran," the House Foreign Affairs Committee Democrats posted on X. The move marked the first time the Republican-controlled House had approved a measure seeking to force Trump to wind down military operations against Tehran since the war began three months ago. Democrats see the vote as a potential turning point in their effort to reassert Congress's constitutional role in decisions of war and peace. A similar resolution passed a key procedural stage in the Senate at the end of May, and adoption by the upper house, which is also narrowly controlled by Republicans, could take place as early as this week. Republican leaders, however, may try to block final passage. The Trump administration insists that the war against Iran is already over, despite ongoing exchanges of fire between the two sides' forces and little sign of real progress in peace negotiations.

**War powers**

Democrats accuse Trump of violating the Constitution by launching strikes on Iran alongside Israel in late February without congressional authorization. Under the War Powers Act, presidents have 60 days to obtain congressional approval after introducing US forces into hostilities. That deadline passed weeks ago, and Democrats say Trump is now breaking the law. The White House disputes that interpretation, arguing that the clock was paused by an April ceasefire. But Trump has repeatedly threatened to resume strikes and tensions have escalated this week. Overnight, the US said it shot down Iranian drones and carried out a strike on an Iranian ground control station, while Tehran's forces launched drones and missiles at several Gulf neighbors. Republicans backing Trump argued the resolution would weaken the US while Iran remains vulnerable, but their frustration has become increasingly visible, as the political burden is growing ahead of November's midterm elections.

## Adam Hamawy, US Doctor Who Served In Gaza Is On Path To US Congress

**Washington:** Adam Hamawy, a United States Army veteran and plastic surgeon, has won a crowded Democratic primary for an open seat in the House of Representatives. He is also a conflict-zone medical worker with extensive experience in Gaza. Hamawy's victory secures him the Democratic nomination for New Jersey's 12th Congressional District. The Egypt-born doctor is now most likely the Democratic nominee for the November election, where he will face Republican Gregg Mele. If elected, he will become the only member of Congress with firsthand experience of Israel's war on Gaza.

**Who Is Adam Hamawy?**



Adam Hamawy, 56, lives in South Brunswick and runs a plastic surgery practice in Princeton. He also served as a first responder at the World Trade Center after the 9/11 attacks. His campaign is strongly progressive, supporting policies such as "Medicare for All," abolishing Immigration and Customs Enforcement (ICE) and dismantling the Department of Homeland Security. The army veteran was part of the medical mission to the Palestinian enclave in 2024. When Hamawy travelled to Washington, DC, to share his experience with lawmakers, he got mixed responses. While some were supportive of his claims, others were privately critical or unwilling to meet him, according to Al Jazeera. Hamawy added that the experience motivated him to run for Congress to address the issue directly. The US Congress plays a major role in aspects such as approving military aid to Israel. It also has the power to pass laws that could block arms transfers. Several high-profile endorsements have supported Hamawy's rise. This includes Senator Tammy Duckworth. She credits Hamawy with helping save her life after her helicopter was shot down in Iraq in 2004. Duckworth also supported him when Israel briefly blocked his Gaza medical mission from leaving in 2024. Hamawy also received a key endorsement from Senator Bernie Sanders in May. In the final days of the primary, Hamawy faced scrutiny over past ties to Omar Abdel-Rahman, a convicted New Jersey Muslim leader linked to 1995 attacks on the US. Hamawy has never been accused of criminal wrongdoing. As a plastic surgeon, he specialises in both aesthetic and reconstructive procedures, according to his website. Hamawy trained at UT Southwestern Medical Center and Weill Cornell School of Medicine. He completed his undergraduate studies in 1991 at Rutgers University in New Brunswick, New Jersey, earning a Bachelor of Arts degree.

# జ్ఞాపకంగా 'కృష్ణా ప్యాలెస్'



విజయవాడ, : కృష్ణా నదిపై బ్రిటిష్ల హయాంలో నిర్మించిన బ్రిడ్జి చరిత్రలో జ్ఞాపకంగా మిగలబోతోంది. 130 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న కృష్ణా ప్యాలెస్ బ్రిడ్జి పిల్లర్ల కూల్చివేతలు మొదలు పెట్టారు. కొత్త డబుల్ లైన్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ఈ పాత బ్రిడ్జి పిల్లర్లను కూల్చివేయబోతున్నారు. హైడ్రాలిక్ క్రేన్ల సాయంతో కూల్చివేతలు సాధ్యం కాకపోవడంతో.. అధికారులు లిమిటెడ్ బ్లాస్టింగ్ విధానంలో కూల్చేందుకు సిద్ధమవుతున్నారు. 130 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన బ్రిటీష్ కాలం నాటి రైల్వే బ్రిడ్జి కనుమరుగు కాబోతోంది. 1893లో ప్రారంభించిన ఈ బ్రిడ్జి స్థానంలో కొత్తగా డబుల్ లైన్ బ్రిడ్జిని నిర్మించడం కోసం రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. గతంలోనే ఈ బ్రిడ్జిపై ఉన్న నిర్మాణాన్ని కూల్చివేయగా.. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి సంబంధించి మిగిలిన పిల్లర్లను తొలగించే పనులు చేపట్టారు. రెండు వారాలకు పైగా హైడ్రాలిక్ క్రేన్ల సహాయంతో పిల్లర్లను పగలగొట్టలని ప్రయత్నించారు.. కానీ వీలు పడలేదు. అందుకే ఈ పిల్లర్లను కూల్చివేసేందుకు లిమిటెడ్ బ్లాస్టింగ్ పద్ధతిలో కూల్చివేతలు ప్రారంభించనున్నారు. ఈ విధానంలో ఒక్కో పిల్లర్‌ను తొలగించుకుంటూ పోతారు. దీనికి చాలా సమయం పడుతుందని చెబుతున్నారు. 1856 ప్రాంతంలో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంఎస్ఎం (మద్రాస్ టు సదరన్ మరాఠా) రైల్వేలో విజయవాడ ఓ భాగంగా ఉండేది. 1893లో కృష్ణానదిపై మూడు కిలోమీటర్ల పొడవున మీటర్ గేజ్ విధానంలో ఈ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించారు. వంతెన ప్రవేశ మార్గంలో కోట బురుజులను తలపించే రెండు నిర్మాణాలు ఉండటం, అవి చూసేందుకు ప్యాలెస్‌ను తలపించడంతో.. ఈ బ్రిడ్జికి కృష్ణా ప్యాలెస్‌గా పేరు పెట్టారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి స్టీల్ వాడకుండా రాతి బండలు, గానుగ సున్నం సాయంతోనే అత్యంత పటిష్ఠంగా నిర్మించారు. అందుకే ఇన్నేళ్ల గడిచినా పిల్లర్లను కూల్చడానికి శ్రమించాల్సి వస్తోంది. 1897లో ఈ రైల్వే బ్రిడ్జిని బ్రాడ్ గేజ్‌గా అప్‌గ్రేడ్ చేశారు. అనంతరం రైల్వేశాఖ ఈ బ్రిడ్జికి తూర్పు, పశ్చిమ వైపున రైల్వే బ్రిడ్జిలు నిర్మాణం చేసింది. 1985 వరకు ఈ వంతెన సేవలు అందించింది. 1993లో అధికారికంగా ఈ వంతెనపై రాకపోకలు నిలిపేశారు. ఆ తర్వాత కృష్ణా ప్యాలెస్ బ్రిడ్జి వయాడక్ట్‌ను తొలగించగా.. అప్పటి నుంచి ఈ పిల్లర్లు మాత్రమే ఉండిపోయాయి. అయితే ప్రస్తుతం విజయవాడ, గూడూరు మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టడంతో.. డబుల్ లైన్ రైల్వే బ్రిడ్జి నిర్మించాలని ప్లాన్ చేశారు. అందుకే ప్రస్తుతం చారిత్రక కృష్ణా ప్యాలెస్ బ్రిడ్జికి సంబంధించి మిగిలిన పిల్లర్లను కూడా తొలగించాలని నిర్ణయించారు. 130 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న బ్రిడ్జికి సంబంధించిన పిల్లర్లను తొలగించొద్దని కోరుతూ గతంలో కొందరు రైల్వే అధికారులకు లేఖలు రాశారు. దీంతో ఈ బ్రిడ్జి జోలికి వెళ్లలేదు.. కానీ ఇప్పుడు డబుల్ లైన్ రైల్వే బ్రిడ్జి కోసం కృష్ణా ప్యాలెస్ వంతెన పిల్లర్లను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఈ వంతెన పిల్లర్లను అలాగే వదిలేసి కొంత దూరంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలన్నా అనుమతుల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే ఈ పాత బ్రిడ్జిని తొలగించి.. కొత్త బ్రిడ్జిని నిర్మించాలని ప్లాన్ చేశారు. ముందుగా పిల్లర్లను తొలగించే ప్రక్రియను మొదలు పెట్టారు. కానీ వంతెన పిల్లర్లు ఇప్పటికీ పటిష్ఠంగా ఉండటంతో.. హైడ్రాలిక్ క్రేన్ల సాయంతో వాటిని తొలగించడం సాధ్యం కాలేదు. అందుకే లిమిటెడ్ బ్లాస్టింగ్ విధానంలో ఈ పిల్లర్లను కూల్చే పనులు ప్రారంభించనున్నారు. ఈ విధానంలో తక్కువ మోతాదులో పేలుడు పదార్థాలను ఉపయోగించి, పిల్లర్లకు పగుళ్లు వచ్చేలా చేస్తారు. ఆ తర్వాత హైడ్రాలిక్ క్రేన్ల సాయంతో తొలగిస్తారు. దీంతో విజయవాడ చరిత్రలో 'కృష్ణా ప్యాలెస్' వంతెన జ్ఞాపకంగా మిగలబోతోంది

## ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి

### పలువురికి తీవ్ర గాయాలు



మంచిర్యాల: మంచిర్యాల జిల్లాలోని దండేపల్లిలో ఉపాధి హామీ పనుల కోసం వెళ్లిన కూలీలపై తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో పలువురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం ఉదయం దండేపల్లి మండలకేంద్ర సమీపంలోని దండేపల్లి ఫారెస్ట్ బీట్ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద కూలీలు పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సమీపంలోని చెట్టుపై ఉన్న తేనేటీగలు ఒక్కసారిగా కూలీలపై దాడి చేశాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే తేనెటీగలు గుంపులుగా వచ్చి కూలీలను కుట్టడంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ప్రాణాలు కాపాడుకోవడానికి కూలీలు పరుగులు తీసినప్పటికీ, అప్పటికే పలువురికి తీవ్ర గాయాలయ్యా యి. గాయపడిన కూలీలను తోటి సిబ్బంది వెంటనే దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులలో కొందరి పరిస్థితి నిలకడగానే ఉన్నప్పటికీ, తేనేటీగలు ఎక్కువగా కుట్టిన వారు తీవ్ర అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది.

## సోషల్ మీడియాకు బానిసవుతున్న యువత..



### మెటా, యూట్యూబ్‌కు భారీ జరిమానా

లాస్ ఏంజిల్స్: సోషల్ మీడియాకు యువత బానిసలు అవుతున్నట్లు నమోదు అయిన కేసులో.. మెటా, యూట్యూబ్ సంస్థలకు అమెరికా కోర్టు భారీ జరిమానా వేసింది. చిన్నతనం నుంచి సోషల్ మీడియాకు బానిసనైనట్లు ఓ మహిళ దాఖలు చేసిన కేసులో లాస్ ఏంజిల్స్ జ్యూరీ అసాధారణ తీర్పును వెలువరించింది. ఆ అమ్మాయికి రెండు కంపెనీలు కలిసి సుమారు 6 మిలియన్ల డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని జ్యూరీ తన ఆదేశాల్లో పేర్కొన్నది. సోషల్ మీడియా కంపెనీ సిగరెట్ల తరహాలో యువతను బానిసలుగా మారుస్తున్నట్లు జ్యూరీ ఆరోపించింది. పిల్లలు, యువకులు సోషల్ మీడియా తప్ప మరో ప్రపంచాన్ని గ్రహించలేకపోతున్నట్లు జ్యూరీ చెప్పింది. సోషల్ మీడియా వల్ల వ్యక్తిగతంగా మనుషులు నష్టపోతున్నారని పేర్కొన్నది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ కంపెనీ యజమానులు.. పిల్లల సంరక్షణ మరిచి తమ సోషల్‌మీడియా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు జ్యూరీ వెల్లడించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ ప్రస్తుతం మెటా పరిధిలో ఉన్నాయి, ఇక యూట్యూబ్ మాత్రం గూగుల్ ఆధీనంలో ఉన్నది. అయితే ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అన్నీ యువతను ఆకర్షించే రీతిలో తమ ప్రోగ్రామింగ్‌ను తయారు చేసుకున్నట్లు జ్యూరీ పేర్కొన్నది. అడిక్షన్ కేసులో 20 ఏళ్ల అమ్మాయి మానసిక ఆరోగ్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీసినట్లు జ్యూరీ వెల్లడించింది. కాలే అనే అమ్మాయికి 6 మిలియన్ల డాలర్లు చెల్లించాలని జ్యూరీ సభ్యులు ఆదేశించారు. అయితే ఇలాంటి మీడియా అడిక్షన్ కేసులు ప్రస్తుతం అమెరికా కోర్టుల్లో కొన్నివందల సంఖ్యల్లో ఉన్నాయి. తాజా తీర్పుతో ఆ కేసులకు ఊతం ఇచ్చినట్లు అవుతుందని నిపుణులు అంటున్నారు. జ్యూరీ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు మెటా, గూగుల్ సంస్థలు పేర్కొన్నాయి. టీనేజ్ యువత మానసిక ఆరోగ్యం చాలా సంక్లిష్టంగా ఉంటుందని, ఒకే ఒక్క యాప్‌తో అన్నీ లింకు పెట్టడం సరికాదు అని ఆ సంస్థలు వాదించాయి. గూగుల్ ప్రతినిధి మాట్లాడుతూ యూట్యూబ్ గురించి తప్పుగా అర్థం చేసుకున్నారని, యూట్యూబ్ అనేది స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అని, అదేమీ సోషల్ మీడియా సైట్ కాదు అని పేర్కొన్నారు. కాలే అమ్మాయి కేసులో మెటా సంస్థ 70 శాతం, గూగుల్ సంస్థ 30 శాతం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

## కవచ్ టెక్నాలజీతో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ

చెన్నై: భారతదేశ గర్వకారణమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రధానంగా చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లో రూపుదిద్దుకుంటున్నాయి. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారవుతున్న ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు, అత్యాధునిక సాంకేతికతకు నిలువుటద్దం. కేవలం చెన్నైలోనే కాకుండా, పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాయ్‌బరేలీలోని మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీ, లాతూర్, సోనిపట్‌లలో కూడా వీటి తయారీకి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. కేవలం 52సెకన్లలోనే 100కిలోమీటర్ల వేగాన్నిఅందుకోగల సామర్థ్యం ఈ రైళ్ల సొంతం. ప్రయాణికుల భద్రత కోసం 'కవచ్' టెక్నాలజీ, సౌకర్యం కోసం 180డిగ్రీలు తిరిగే సీట్లువీటి ప్రత్యేకత. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ వందే భారత్ రైళ్లు భారతీయ రైల్వే విప్లవం అని చెప్పక తప్పదు. తమిళనాడులోని చెన్నైలో ఉన్న ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ వందే భారత్ రైళ్లకు జన్మస్థానం. 2018లో మొట్టమొదటి ట్రైన్ 18 (వందే భారత్) ఇక్కడే తయారైంది. అత్యుత్తమ ఇంజనీర్లు, ఆధునిక యంత్రాల సాయంతో ప్రతి కోచ్‌ను ఇక్కడ అత్యంత జాగ్రత్తగా తీర్చిదిద్దుతారు. ప్రస్తుతం వందే భారత్ రైళ్లకు దేశవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉంది. దీన్ని చేరుకోవడానికి రైల్వే శాఖ తయారీని ఇతర కేంద్రాలకు కూడా విస్తరించింది. ఉత్తరప్రదేశ్‌లోని మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీలో కొత్త కోచ్‌ల తయారీ జరుగుతోంది. లాతూర్ ఓ సోనిపట్: మహారాష్ట్రలోనిలాతూర్ మరియు హర్యానాలోని సోనిపట్ రైల్వే యూనిట్లలో కూడా తయారీ పనులు వేగవంతం చేశారు. వందే భారత్ కేవలం ఒక రైలు మాత్రమే కాదు, అదొక సాంకేతిక అద్భుతం. ఇది గరిష్ఠంగా గంటకు 160-180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. రైళ్ల మధ్య ఢీకొనే ప్రమాదాన్ని నివారించే కవచ్ వ్యవస్థ ఇందులో ఉంది. మరింత ప్రత్యేకంగా సెల్ఫ్-ప్రొపెల్డ్ ఇంజిన్ (ఇంజిన్ విడిగా ఉండదు), ఆటోమేటిక్ తలుపులు, వై-ఫై, మరియు జీపీఎస్ ఆధారిత సమాచార వ్యవస్థ ప్రయాణికులకు లభిస్తాయి. మేక్ ఇన్ ఇండియా విజన్ కింద తయారవుతున్న ఈ రైళ్లు ప్రపంచ స్థాయి ప్రమాణాలను కలిగి ఉన్నాయి. భవిష్యత్తులో వందే భారత్ స్లీపర్ వెర్షన్లు, మెట్రో వెర్షన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా భారతీయ రైల్వే అడుగులు వేస్తోంది.

## అందుబాటులోకి రానున్న నేషనల్ హైవే 565




ఒంగోలు: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కీలకమైన నేషనల్ హైవే 565 పనులు పూర్తి చేశారు. ఈ హైవేపై వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే ఈ హైవే పనుల్లో భాగంగా.. యర్రగొండపాలెం దగ్గర 20 కిలో మీటర్ల రోడ్డును విస్తరించారు. దీంతో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఊరట దక్కింది. ఈ 20 కిలో మీటర్లు అటవీ ప్రాంతం మీదుగా వెళుతోంది.. బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లతో ప్రయాణం సాఫీగా సాగుతోంది. తెలుగు రాష్ట్రాల మధ్య నేషనల్ హైవే 565 అందుబాటులోకి వచ్చింది. తెలంగాణలోని నకిరేకల్ వద్ద మొదలయ్యే ఈ హైవే.. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి సమీపంలో ఉన్నఏర్పేడు దగ్గర ముగుస్తుంది. ఈ కొత్త హైవే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65ని.. మదనపల్లె నుంచి నాయుడుపేట వెళ్లే నేషనల్ హైవే 71తో కలుపుతుంది. తెలంగాణలోని నల్గొండ, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి తిరుపతి వెళ్లడానికి ఈ కొత్త హైవే ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడనుంది. ఈ హైవే నల్గొండ, మాచర్ల, యర్రగొండపాలెం, మార్కాపురం, పొదిలి, కనిగిరి, పామూరు, దుత్తలూరు, రాపూరు, వెంకటగిరి, ఏర్పేడు మీదుగా వెళుతోంది. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నుంచి హైదరాబాద్ రాత్రిళ్లు అటవీ ప్రాంతం మీదుగా వెళ్లడం గతంలో చాలా ఇబ్బందిగా ఉండేది. ముఖ్యంగా పుల్లల చెరువు దగ్గర నుంచి వెల్దుర్తి మండలం వరకు రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండేది. ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యేవి. అయితే జాతీయ రహదారి 565 నిర్మాణంతో ఆ కష్టాలు తొలగిపోయాయి. ఈ రోడ్డు అభివృద్ధి చేయడంతో యర్రగొండపాలెం నుంచి హైదరాబాద్‌కు ప్రయాణం సులభతరమైంది. ఈ రూట్‌లో.. ఎన్‌హెచ్-565లో భాగంగా ఉన్న ఈ 20 కిలోమీటర్ల రోడ్డు విస్తరణకు గతంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా అటవీ అనుమతులు ఆలస్యం కావడంతోపాటు మరికొన్ని అడ్డంకులు వచ్చాయి. అయితే 2024లో ఈ పనులకు లైన్ క్లియర్ కావడంతో.. గతేడాది పనులు ప్రారంభించి వేగవంతం చేశారు. ఈ రోడ్డును నిర్దేశిత సమయం కంటే ముందే పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. అటవీ ప్రాంతం మీదుగా కొండలు, లోయల మధ్య వెళ్లే ప్రయాణికులకు ఈ మార్గం సరికొత్త అనుభూతిని పంచుతోంది. రోడ్డు బాగోలేకపోవడంతో పుల్లలచెరువు నుంచి వెల్దుర్తి మండలం వరకు ప్రయాణానికి 50 నిమిషాలు పట్టేది. కానీ ఇప్పుడు 20 నిమిషాల్లోనే వెళ్లొచ్చు. 20 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డు నిర్మాణానికి రూ.393 కోట్లు ఖర్చు చేశారు. అటవీ ప్రాంతం, ఘాట్ రోడ్డు కావడంతో చిన్న, పెద్దవి కలిపి మొత్తం 16 వంతెనలు, 8 అండర్‌పాస్‌లను ఏర్పాటు చేశారు. మార్కాపురం జిల్లాతో కడప జిల్లాలోని పోరుమామిళ్ల ప్రాంతం నుంచి ఈ రోడ్డు మీదుగానే హైదరాబాద్ వెళ్లొచ్చు. ఈ హైవే మొత్తం పొడవు దాదాపు 420 కిలోమీటర్లు కాగా.. మెజార్టీ భాగం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది. తెలంగాణలోని నకిరేకల్, నల్గొండ, కనగల్, దేవరకొండ ప్రాంతాలను దాటిన తర్వాత మాచర్ల వద్ద ఈ హైవే ఏపీలోకి ఎంటర్ అవుతుంది. ఏర్పేడు వద్ద ఎడమ వైపు ప్రయాణిస్తే శ్రీకాళహస్తి, కుడి వైపు తిరిగే తిరుపతి వెళ్లొచ్చు.

## నిలిచిన బాస్మతీ రైస్ ఎక్స్‌పోర్ట్స్..

### ఓడరేవుల్లోనే 10 లక్షల టన్నుల బియ్యం



పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధపు సెగలు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భారతీయ వ్యవసాయ రంగాన్ని, ముఖ్యంగా బాస్మతీ బియ్యం ఎగుమతి పరిశ్రమను కోలుకోలేని దెబ్బ తీశాయి. ఏటా సుమారు 6 బిలియన్ డాలర్లు అంటే రూ.54వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని దేశానికి తెచ్చి పెట్టే ఈ రంగం.. ప్రస్తుతం రవాణా మార్గాల నిలిపివేత, పేమెంట్ సమస్యలు.. షిప్‌మెంట్‌ల జాప్యంతో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. భారత్ ఏటా సుమారు 60 లక్షల మెట్రిక్ టన్నుల బాస్మతీ బియ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తోంది. ఇందులో దాదాపు సగానికి పైగా వాటా సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలదే. సాధారణంగా రంజాన్, ఈద్ పండుగల సమయంలో ఈ దేశాలకు ఎగుమతులు భారీ స్థాయిలో ఉంటాయి. అయితే ప్రస్తుత యుద్ధ వాతావరణం వల్ల మధ్యప్రదేశ్ వంటి ప్రధాన బాస్మతీ హబ్‌లలోని రైస్ మిల్లులు వెలవెలబోతున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే ఎగుమతి సీజన్‌లో ఇప్పుడు నిశ్శబ్దం ఆవరించిందని వారు చెబుతున్నారు. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో ముప్పు పెరగడంతో లాజిస్టిక్స్ రంగం కుదేలైంది. గతంలో ఒక కంటైనర్‌కు 2వేల 500 డాలర్లుగా ఉన్న రవాణా ఖర్చు ఇప్పుడు ఏకంగా 7వేల నుండి 9వేల డాలర్లకు చేరింది. దీనికి తోడు ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరగడం, కంటైనర్ల కొరత ఏర్పడటంతో ఎగుమతిదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 10 లక్షల టన్నుల బాస్మతీ బియ్యం ఓడరేవుల్లో, గోదాముల్లో మూలుగుతోంది. ప్రీమియం రకమైన '1121' బాస్మతీకి పశ్చిమాసియాలో ఉన్న డిమాండ్ యూరప్ లేదా ఆఫ్రికా దేశాల్లో ఉండదు. కాబట్టి ఈ నిల్వలను ఇతర మార్కెట్లకు మళ్లించడం కూడా సాధ్యం కావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఈ అంతరాయం వల్ల ఎగుమతిదారుల వర్కింగ్ క్యాపిటల్ పూర్తిగా నిలిచిపోయింది. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం సుమారు 2వేల కోట్ల నుండి 25వేల కోట్ల రూపాయల వరకు చెల్లింపులు నిలిచిపోయాయి. ఇది కేవలం వ్యాపారులకే కాకుండా పరోక్షంగా రైతులపై కూడా ప్రభావం చూపుతోంది. మిల్లులు కొనుగోళ్లు నిలిపివేయడంతో ధాన్యం ధరలు తగ్గే అవకాశం పెరిగింది. ఇది రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తుంది. రాబోయే సాగు సీజన్‌పై కూడా ఈ ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలుస్తోంది. భారత ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ, పశ్చిమాసియాలో శాంతి నెలకొంటే తప్ప భారత బాస్మతీ ఎగుమతులు ఇంజన్ మళ్లీ గాడిన పడటం కష్టంగా కనిపిస్తోంది.

# డబ్బు కడుతున్నా డేటా మాయం

రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా ప్రస్తావించే ప్రతి అంశం సగటు భారతీయుడు ఆలోచనలకూ చాలా దగ్గరగా ఉంటుంది. ఇప్పటి అనేక అంశాలపై రాజ్యసభలో ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇక తాజాగా ఆయన రోజువారీ డేటా లిమిట్లతో వచ్చే మొబైల్ రీచార్జ్ ప్లాన్లపై చర్చించారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం చాలా టెలికాం సంస్థలు భారీగా డేటా ఇస్తున్నాయి వంటి రోజువారీ డేటా పరిమితులను అందిస్తున్నాయి. అయితే వినియోగదారులు పూర్తిగా డేటా ఉపయోగించకపోతే, మిగిలిన డేటా అర్ధరాత్రి తర్వాత పూర్తిగా రద్దవుతోంది. ఉదాహరణకు, 2జీబీ ప్లాన్ తీసుకున్న వినియోగదారు 1.5జీబీ మాత్రమే వాడితే, మిగిలిన 0.5జీబీ డేటా పూర్తిగా పోతుంది. దీనికిరిఫండ్ లేదారోల్‌ఓవర్ వంటి అవకాశంలేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటి ఆధునిక యుగంలో మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో, ఇంటర్నెట్ కూడా అంతే అవసరం. అయితే వినియోగదారులు డబ్బులు చెల్లించికొనుగోలు చేసినమొబైల్ డేటా, నిర్దిష్ట గడువులోగా వాడకపోతే వృథాగా పోతుంది. దీనిపై రాజ్యసభలో చర్చ జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతూ టెలికాం కంపెనీలు ప్రస్తుత విధానాల్లో మార్పులు రావాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపా డటమే లక్ష్యంగా ఆయన పలు కీలక సంస్కరణలను ప్రతిపాదించారు. ప్రస్తుతం టెలికాం రంగంలో ఉన్న అతి పెద్ద లోపాన్ని రాఘవ్ చద్దా సభ దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారులు ప్రతిరోజూ నిర్దిష్ట డేటా పరిమితి కోసం ముందుగానే డబ్బులు చెల్లిస్తున్నారు. ఉదాహరణకు ఒక వినియోగదారు రోజుకు 2జీబీ డేటా ప్లాన్ తీసుకుంటే, అందులో కేవలం 1.5 జీబీ మాత్రమే వాడితే, మిగిలిన 0.5జీబీ డేటా అర్ధరాత్రి దాటగానే ఎక్స్‌పైర్ అయిపోతుంది. వినియోగదారుడు ఇప్పటికే ఆ డేటా కోసం డబ్బు చెల్లించాడు. అలాంటప్పుడు అది వృథా కావడం లేదా వెనక్కి తీసుకోవడం న్యాయం కాదు అని చద్దా స్పష్టం చేశారు. ఇది ఏదో అనుకోకుండా జరుగుతున్న పొరపాటు కాదని, టెలికాం కంపెనీలు కావాలనే అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానమని ఆయన మండిపడ్డారు. దీని వల్ల వినియోగదారులు తాము పూర్తిగా వాడుకోలేని సామర్థ్యం కోసం పదే పదే డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెలికాం వినియోగదారుల హక్కుల ను కాపాడేందుకు రాఘవ్ చద్దా ప్రధానంగా మూడు ప్రతిపాదనలు తీసుకొచ్చారు. ప్రస్తుతపద్ధతిలో మిగిలిపోయిన డేటామరుసటి రోజుకు కలవదు. అలా కాకుండా ఒకరోజు మిగిలిపోయినడేటాను మరుసటి రోజు కోటాకు జోడించాలి అన్ని టెలికాం సంస్థలు చర్యలు తీసుకోవా లని ఆయనకోరారు. దీనివల్ల వినియోగదారులు తాము కొనుగోలు చేసిన ప్రతి డేటాను సద్వినియోగం చేసుకోనే వీలు ఉంటుంది. కొంతమంది వినియోగదారులు నిరంతరం తమ డేటా పూర్తిగా వాడలేకపోతుంటారు. అటువంటి వారి విషయంలో, నెల చివరన మిగిలిపోయిన డేటాను లెక్కించి, దాని విలువను బట్టి తదుపరి నెల రీఛార్జ్ మొత్తం తగ్గింపు ఇవ్వాలని చద్దా ప్రతిపాదించారు. ఇది వినియోగదారుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అన్నారు. డేటాబదిలీ అవకాశం డేటాను విని యోగదారుడి డిజిటల్ ఆస్తిగా భావించాలని రాఘవ్‌చద్దా ఒక వినూత్న ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. మనం బ్యాంకు నుంచి డబ్బులను ఇతరులకు పంపినట్లుగానే మన దగ్గర మిగిలిపోయిన డేటాను స్నేహితులకు, లేదా బంధువులకు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉండాలని కోరారు. భారత్ డిజిటల్ ఇండియా దిశగా వేగంగా అడుగు లు వేస్తున్న టైంలో డిజిటల్ సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని అదే సమయంలో అవి పారదర్శకంగా ఉండాలని చద్దా పేర్కొన్నారు. అది వాడినా వాడకపోయినా మీకే చెందాలి. డేటా విషయంలో కూడా ఇదే సూత్రం వర్తించాలి అన్నారు. కేవలం డేటా మాయమైపోవడం వల్ల టెలికాం కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలను గడిస్తున్నాయని, ఇది వినియోగదారులను వంచించడమే నని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని, వినియోగదారులకు అనుకూలమైన టెలికాం విధానాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభలో పేర్కొన్నారు. వాడని డేటాకు సర్దుబాటు: వినియోగదా రులు నిరంతరం తక్కువ డేటా వాడితే, మిగిలిన డేటా విలువను తదుపరి రీఛార్జ్‌లో తగ్గింపు రూపంలో ఇవ్వాలని సూచిం చారు. వాడని డేటాను కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల కు పంపుకునే విధానం ఉండాలని పేర్కొన్నారు. డేటాను వినియోగదారుల "డిజిటల్ ఆస్తి"గా పరిగణించాలి అన్నారు

# PM Narendra Modi meets Citi CEO Jane Fraser; discusses investment, AI and green energy opportunities in India



**New Delhi,** Prime Minister Narendra Modi held discussions with Jane Fraser, Chair and Chief Executive Officer of Citi, on India's growth trajectory and opportunities to deepen the global financial institution's engagement with the country. According to an official statement issued by Citi on Thursday, during the meeting, Fraser reaffirmed Citi's commitment to supporting India's economic development and highlighted the firm's continued confidence in the country's growth story. "Citi Chair and CEO Jane Fraser yesterday attended a meeting with Indian Prime Minister Narendra Modi, where they discussed India's economic growth and investment landscape, and opportunities for Citi to continue supporting the country's key growth priorities," the statement read.

**Focus on global investment, AI and alternative energy**

The discussions focused on attracting greater global investment into India, supporting Indian companies in expanding overseas, and exploring opportunities in emerging sectors such as artificial intelligence (AI) and renewable energy. "Discussions covered attracting global investment into India, championing Indian companies abroad and exploring opportunities in alternative energy and artificial intelligence," the statement said.

**Viksit Bharat 2047 vision in focus**

Prime Minister Modi shared his vision for accelerating economic growth and achieving the goal of Viksit Bharat 2047. Both sides discussed ways in which Citi could contribute to India's economic agenda by facilitating capital flows, strengthening investor participation, and helping Indian businesses access global markets.

**Discussions on clean energy and AI regulation**

The meeting also explored opportunities in alternative energy, including solar power and green hydrogen, as India continues to expand its clean energy infrastructure. Discussions on AI covered regulatory frameworks as well as the potential for technology-driven innovation to support economic growth and development. "The conversations also covered AI, including the role of regulation and areas where technology can be leveraged to support economic growth," the statement said.

**Citi reaffirms long-term commitment to India**

According to the official statement, Fraser was accompanied by K Balasubramanian, India CEO and Banking Head, and Indian Subcontinent Sub-Cluster Head at Citi. The executives emphasised Citi's longstanding presence in India and reiterated the firm's commitment to supporting clients and the broader economy. Citi is set to complete 125 years of operations in India in 2027. The engagement comes amid growing international interest in India's economy and reflects the confidence of global financial institutions in the country's ongoing reform initiatives and expanding investment opportunities.Citi India conference underway in Mumbai Meanwhile, Citi is hosting more than 1,500 clients and investors at the Citi India Conference in Mumbai from June 3 to June 5, 2026. The conference aims to showcase India's investment potential and strengthen dialogue between global investors and Indian businesses, further positioning the country as a key destination for international capital. "As the country's leading international bank, Citi is hosting over 1,500 clients and investors at its Citi India Conference in Mumbai, June 3-5, 2026. The platform aims to raise the India dialogue and spotlight investment opportunities for global capital," the statement concluded.

# Vedanta breaks silence on ED search; here's what the company said about penalties and operations

